R.N.I. No. TEL TEL/2014/5772
PORU TELANGANA Telugu Dail

# పోరు తెలగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 269 మంగళవారం 26 ఆగష్టు 2025 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వేల : 04

రిపోర్టర్లు కావలెను

పోరు తెలగాణ

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న పోరు తెలగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు మండలాల వారిగా విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.

R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily

పోరు తెలగాణ

మరిన్ని వివరాలకు సంప్రదించండి

9440019875, 8555918136

# ఆక్స్‌ఫర్డ్‌లా ఓయూ..!
## : సీఎం రేవంత్



- విశ్వవిద్యాలయం పూర్వ వైభవానికి కృషి చేద్దాం
- ఓయూ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ఇంజనీర్ల కమిటీ
- వర్సిటీకి ఏమేమి కావాలో ప్రణాళిక తయారు చేయండి
- డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీ ఎదుట సభ పెట్టండి
- అక్కడికక్కడే అన్ని సమస్యల పరిష్కారానికి జీవోలు జారీ చేయిస్తా
- ఓయూ, తెలంగాణ మధ్య విడదీయలేని సంబంధం ఉందన్న సీఎం
- 15 రోజుల్లో కోదండరాంను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తామని వెల్లడి
- రెండు హాస్టళ్లు ప్రారంభించిన సీఎం, మరో రెండు హాస్టళ్లకు శంకుస్థాపన
- నేనూ మీలో ఒకడినే..
- కేసీఆర్, కేటీఆర్‌లకు అభివృద్ధి కన్పించడం లేదు..
- సీఎం రీసెర్చ్ ఫెలోషిప్‌లు ప్రారంభం

ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ వైభవానికి కృషి చేద్దామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వర్సిటీల మాదిరి తీర్చిదిద్దుదామని అన్నారు. ఓయూను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ఇంజనీర్ల కమిటీని నియమించాలని అధికారులను ఆదేశించారు. ఓయూకు ఎంత ఇచ్చినా తక్కువేనంటూ, ఏమేమి కావాలో ప్రణాళికను తయారు చేయాలని సూచించారు. డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీ ఎదుట సభ ఏర్పాటు చేస్తే వస్తానని, అధ్యాపక ఉద్యోగాల సమస్యతో పాటు అన్ని సమస్యల పరిష్కారానికి అక్కడే వెంటనే జీవోలు జారీ చేయిస్తానని చెప్పారు. సోమవారం యూనివర్సిటీ క్యాంపస్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి ఆయన పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.80 కోట్ల వ్యయంతో నిర్మించిన పీజీ విద్యార్థుల దుందుభి, ఇంజనీరింగ్ విద్యార్థుల భీమా హాస్టల్ భవనాలను సీఎం ప్రారంభించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ నిధులతో నిర్మించనున్న మరో రెండు హాస్టల్ భవనాలకు, రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించే డిజిటల్ లైబ్రరీ రీడింగ్ రూంలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఠాగూర్ ఆడిటోరియంలో వీసీ ప్రొఫెసర్ కుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సులో 'తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు, ప్రభుత్వ ప్రణాళిక' అనే అంశంపై ప్రసంగించారు. ఓయూ విశిష్టతను, ఉద్యమాల చరిత్రను వివరించారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి, యాదయ్య, ఇషాంత్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితర విద్యార్థులను స్మరించుకున్నారు.



## అహో మహా గణపతి!

- నగరంలో తిలక్ స్ఫూర్తితో మొదలైన వేడుకలు
- చవితి ఉత్సవాలకు ఆర్యసమాజ్ అంకురార్పణ
- సామరస్యమే లక్ష్యంగా సామూహిక నిమజ్జనం
- 27 నుంచి గణేష్ నవరాత్రులకు సిటీ సిద్ధం

ఒక వైవిధ్యభరితమైన వేడుక. శతాబ్దాల సాంస్కృతిక ఉత్సవం. కులమతాలకు అతీతంగా ఒక్కటైన ఉత్సాహం. విభిన్న జీవన సంస్కృతుల ఆవిష్కరణ భాగ్యనగరం. ప్రతి మనిషి సమూహమయ్యే వేడుక. మహోన్నతమైన భాగ్యనగర సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే వినాయక వేడుకలు భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. తొమ్మిది రోజుల పాటు విభిన్న ఆకృతులలో భక్తకోటిని మంత్రముగ్ధులను చేసే వినాయక చవితి ఉత్సవాలు ఈ నెల 27 నుంచి సంబరంగా జరుపుకొనేందుకు నగరం సిద్ధమవుతోంది.

# ఒత్తిడి పెరిగినా భరిస్తాం..!

- అమెరికా 50 శాతం సుంకాలు...!
- నేడు పీఎంవోలో కీలక సమావేశం
- భారత ఎగుమతులపై రెట్టింపు సుంకాలు విధించిన అమెరికా
- బుధవారం నుంచి 50 శాతానికి పెరగనున్న పన్నుల భారం
- ఎగుమతిదారుల కోసం రేపు పీఎంవో ఉన్నతస్థాయి సమావేశం
- రంగాల వారీగా సాయం అందించే ప్రతిపాదనపై ప్రభుత్వ మొగ్గు
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణే ప్రధాన లక్ష్యం



## గగనసింహాలకు బై బై!


- ఆరుదశాబ్దాలు అద్వితీయ సేవలు అందించిన మిగ్-21 యుద్ధవిమానాలు
- చివరిసారిగా దిగ్గజ లోహవిహంగాలతో వైమానిక విన్యాసాలు చేసిన ఫైటర్‌జెట్ పైలట్లు
- వచ్చే నెలలో మిగ్ సేవలకు గౌరవప్రదంగా పరిసమాప్తి పలకనున్న వాయుసేన
- 1960 దశకంలో భారత్‌కు ఆగమనం..
- అసమాన రికార్డ్
- గవర్నర్ భవనంపై భీకర దాడి
- ఎగిరే శవపేటికలుగా అపకీర్తి



# డ్రైవర్ ఆవలిస్తే అలర్ట్ చేస్తుంది!

- ఆర్టీసీ బస్సుల్లో ఏఐ ఆధారిత ఆధునిక సాంకేతికత
- రోడ్డుపై ప్రమాదం పొంచి ఉన్నా, డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నా, సెల్‌ఫోన్ మాట్లాడుతున్నా హెచ్చరించే వ్యవస్థ
- త్వరలో డ్రైవర్ మానిటరింగ్ సిస్టం, అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అలర్ట్ సిస్టంల ఏర్పాటు
- రియల్ టైమ్ దృశ్యాలను నేరుగా బస్‌భవన్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వీక్షించే వీలు
- ప్రయోగాత్మకంగా 200 బస్సుల్లో కెమెరాల ఏర్పాటు
- అధికారి సెల్‌ఫోన్‌తోనూ అనుసంధానం
- పరిహార భారం నుంచి విముక్తి!

రోడ్డు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో దేశంలో మరే రోడ్డు రవాణా సంస్థల్లో లేని సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఎదురుగా రోడ్డుపై ప్రమాదం పొంచి ఉన్నా, డ్రైవర్ అప్రమత్తంగా లేక ప్రమాదానికి కారణం అయ్యేలా ఉన్నా, చివరకు డ్రైవర్ ఆవలించినా ఈ వ్యవస్థ అప్రమత్తం చేస్తుంది. తద్వారా డ్రైవర్ ప్రమా దాన్ని తప్పించేలా చేస్తుంది. ఒకవేళ అప్రమత్తం చేసిన తర్వాత కూడా డ్రైవర్ నిర్లక్ష్యం కొనసాగుతుంటే.. ఆర్టీసీ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఫోన్ కాల్ ద్వారా మరోసారి అప్రమత్తం చేస్తుంది. డ్రైవర్ మానిటరింగ్ సిస్టం (డీఎంఎస్), అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అలర్ట్ సిస్టం (ఏడీఏఎస్)..అనే ఈ రెండింటితో కూడిన వ్యవస్థ కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా పని చేస్తుంది. ప్రయోగాత్మకంగా తొలుత 200 బస్సుల్లో దీనిని ఏర్పాటు చేయనున్నారు. ఫలితాలను విశ్లేషించిన తర్వాత అన్ని దూరప్రాంత సర్వీసుల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం టెండర్లు పిలవగా 4 సంస్థలు బిడ్లు దాఖలు చేశాయి. వాటిల్లో రెండింటిని తిరస్కరించిన ఆర్టీసీ.. మిగతా రెండింటి సాంకేతిక పనితీరును పరిశీలిస్తోంది. ఇప్పటికే ఒక్కో సంస్థ రెండు చొప్పున బస్సుల్లో ఈ పరిజ్ఞానాన్ని ఏర్పాటు చేసి ట్రయల్ ప్రారంభించాయి. వీటిల్లో మెరుగైన సాంకేతికతను అందించే సంస్థతో ఆర్టీసీ ఒప్పందం చేసుకోనుంది. ఆ వెంటనే 200 బస్సుల్లో ఈ వ్యవస్థ ఏర్పాటు కానుంది. ఎంపిక చేసిన బస్సుల్లో ముందువైపు రెండు ప్రత్యేక సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు




చేస్తారు. ఇందులో ఒకటి డ్రైవర్‌ను, మరోటి రోడ్డును పరిశీలిస్తుంటాయి. అయితే ఒకదానితో మరొకటి అనుసంధానమై ఉంటాయి. రోడ్డును పరిశీలించే కెమెరా ఏడీఏఎస్‌తో అనుసంధానమై ఉంటుంది. రోడ్డుపై ఉన్నట్టుండి వ్యక్తులు, వాహనాలు అడ్డుగా వచ్చినప్పుడు వెంటనే డ్యాష్‌బోర్డుపై ఉండే సిస్టం నుంచి బీప్ శబ్దం వెలువడుతుంది. డ్రైవర్‌ను అప్రమత్తం చేస్తుంది.

# ఎం పీ పుట్టిన రోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ(భూమేశ్వర్)

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన సందర్భంగా బాల్కొండ మండల కేంద్రంలో బీజేపీ బాల్కొండ మండల అధ్యక్షులు అంబటి నవీన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు కాల రవి, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తోట చిన్నయ్య, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు ఆరెపల్లి నర్సయ్య, బీ జే వై ఎం మండల అధ్యక్షులు కార్తీక్, పట్టణ అధ్యక్షులు ముత్యాల నందిన్,మండల కార్యవర్గ సభ్యులు తోట నవీన్, తోపారం అశోక్, మాజీ ఎంపీటీసీ లు వై లింగా గౌడ్, శేరియల జగన్, సుంకం శ్రీనివాస్, అందె గిరి, బూత్ అధ్యక్షులు పిప్పేరా వినోద్, ఏద్దండి నర్సయ్య, ఉట్నూర్ రాంకిషన్,ఆరెపల్లి రవీందర్, కన్నారెడ్డి, మగ్గిడి లింగం, బూర్గు భోజందర్, బ్రహ్మచిత్ నరేష్, దిలీప్ బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

# ప్రధానోపాధ్యాయురాలికి ఘన సన్మానం



పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)

బాల్కొండ మండలం కిసాన్ నగర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానో పాధ్యాయురాలిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కృష్ణవేణి ని సోమవారం గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి హెచ్ ఎం కృషి చేయాలని కోరారు. విద్యార్థుల సంఖ్య పెంచేలా, నాణ్యమైన విద్య అందించేలా పాటుపడాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని హెచ్ ఎం కృష్ణవేణి విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ రహీమోద్దీన్, ఆర్ శ్రీనివాస్, పి ఆర్ టి యు జిల్లా నాయకులు రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# రామచంద్రాపురం నుండి గణేష్ గడ్డ వరకు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలి పాదయాత్ర



రామచంద్రపురం ఆగస్టు 25(పోరు తెలంగాణ న్యూస్)

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని గణేష్ గడ్డ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటాసుదా శ్రీనివాస్ గౌడ్ గారు, తన నివాసమైన రామచంద్రాపురం నుండి పాదయాత్రగా బయలుదేరి ఆలయాన్ని చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించి ఈ పాదయాత్ర నిర్వహించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కూడా ఈ యాత్రలో పాల్గొన్నారు. రాబోయే వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ముందస్తు ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంతపల్లి వీరభద్ర స్వామి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, బీరంగూడ దేవస్థానం చైర్మన్ సుధాకర్ మరియు ఇతర మండలాధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవర్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన ఆర్మూర్ డి ఈ



పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)

బాల్కొండ మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్ స్టేషన్లో నూతన పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన పవర్ ట్రాన్స్ఫార్మర్ ను సోమవారం ఆపరేషన్ ఆర్మూర్ డి ఈ పీవీ రాజేశ్వర్ రావు ప్రారంభించారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి 3.15 ఎంవిఏ స్థానంలో 5 ఎంవీఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశామని డిఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ఆర్మూర్ డిఈ పీవీ రాజేశ్వర్ రావు, ఎం.ఆర్.టి డి ఈ డి. వెంకట్ రమణ, పెర్కిట్ ఏ డి ఈ శ్రీనివాస్ , ఎం ఆర్టీ ఏ డి ఈ నట్ రాజ్, బాల్కొండ ఏఈ ఎస్ .కిషన్, సబ్ ఇంజనీర్ మహేష్, ఎస్ఎల్ఐ కె.సుందర్ రావు, ఎల్ఐ టీ. నర్సయ్య, లైన్మెన్ లు మల్లేష్, నవీన్, సంతోష్, లక్ష్మణ్, సత్యం, గణపతి, రమేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు,

# ప్రధానోపాధ్యాయురాలికి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ సిటిజన్ అసోసియేషన్



పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)

సీనియర్ సిటిజన్ అసోసియేషన్ గౌరవ సభ్యులు సోమవారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల సందర్శించి నూతనంగా పాఠశాలకు వచ్చినటువంటి ప్రధానోపాధ్యాయురాలినీ మర్యాదపూర్వకంగా కలిసి అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అలానే భోజన వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు,

# గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం : రాణా ప్రతాప్ రెడ్డి.



పోరు తెలంగాణ నల్లబెల్లి

దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమని ప్రధాని మోదీ గ్రామాల అభివృద్ధి కోసం అనేక రకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నల్లబెల్లి మండల పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో రేలకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ వార్డు మెంబెర్ పోరిక అనిల్ ,భూక్యా ప్రభాకర్ ,వాంకుడోత్ రాజేష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జం బిక్షపతి ఎల్లబోయిన సంతోష్ బీజేపీ పార్టీలో చేరారు.

# కొలనూరు లో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షునీ ఘనంగా జన్మదిన వేడుకలు



పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కోలనూర్ గ్రామంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మనోహర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి,కేటీఆర్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్, నాయకులు బినవేణి పరశురాములు, అంజన్ రెడ్డి,గడ్డం అజయ్, ధర్మల రవి, వినయ్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు

# పి హెచ్ సి నిర్మాణానికి భూమి పూజ



పోరు తెలంగాణ :(ప్రతినిధి- చాట్ల జితేంద్ర,వేల్పూర్ )

వేల్పూర్ మండలం లక్కోర గ్రామంలో సోమవారం ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి గ్రామ ప్రత్యేక అధికారి శ్రీకాంత్ భూమి పూజ నిర్వహించారు. భవన నిర్మాణానికి 20 లక్షలు నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మంజూరైనట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో %ణ్ఎ ఐవీడఱూ% రమేష్, మండల మెడికల్ ఆఫీసర్ వీణ, %వీూణఱూ% బాలకిషన్, %ూఎజ% ఇంచార్జ భాగ్య, %ూజు% శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి విజయ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఆత్మరామ్, %ూూజూ% వైస్ చైర్మన్ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ

**-328 అర్జీలు స్వీకరించిన అధికారులు**



కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ కొనసాగింది. జిల్లా నలుమూలల : నుంచి వచ్చిన 328 మంది అర్జీదారులు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా అధికారులకు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించిన అధికారులు వాటిని సంబంధిత యంత్రాంగానికి అందజేసి, వెంటనే పరిష్కరించాలంటూ ఆదేశించారు. ఆన్లైన్లో పెండింగ్ ఉంటే సత్వరమే పూర్తి చేయాలని సూచించారు.

# అధికారులతో కలెక్టర్ సమావేశం

ప్రజావాణి అనంతరం పలు ప్రభుత్వ శాఖల అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి ఆడిటోరియంలో సమావేశమయ్యారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం కొత్తగా ధరఖాస్తులు వస్తే స్వీకరించాలన్నారు. సుముఖత వ్యక్తం చేయని లబ్దిదారుల స్థానంలో అర్హులైన ధరఖాస్తులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని స్పష్టం చేశారు. ఎంపిడివోలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. 15 ఏళ్ళు నిండిన బాలికలు, 50 ఏళ్ళు పైబడ్డ మహిలలు, దివ్యాంగులను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని సంబంధిత అధికారులను సూచించారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల లో మిగిలిన సీట్లను భర్తీ చేయాలి



నిర్మల్ / ఆగస్టు 25 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి.

నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలల లో1వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను గుర్తించి వెంటనే భర్తీ చేయాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ అన్నారు ఈ రోజు కలెక్టర్ కార్యాలయం లో ప్రజా వాణి లో రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి తో కలిసి కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఈరోల్ల పురుషోత్తం, రాసమల్ల అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు

# ఏసిబి వలలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు25 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు.

వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారావు ఓ ఫర్టిలైజర్ షాప్ యజమాని నుండీ రూ 25 వేలు తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డాడు. యూరియా అమ్మకాల కోసం షో కాజ్ నోటీసు ఇచ్చి దాన్ని ఉపాసంహరించుకునేందుకు రూ 25 వేలు తన కార్యాలయం విద్యానగర్ లో తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు

# మాజీ ఉపసర్పంచ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్.



భీమారం మండలం బూరుగుపల్లి గ్రామ పంచాయతీ మాజీ ఉ ప సర్పంచ్ భూక్య బలరాం నాయక్ కాలు ఇన్ఫెక్షన్ కాగా మంచిర్యాల ఆర్థో ప్రవీణ్ హాస్పిటల్ లో అడ్మిట్ అయి చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసి చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బాల్క సుమన్ భూక్య బలరాం నాయక్ ను ఆసుపత్రిలో పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమారం ఎస్సీ కాలనీలో నూతన సిసి రోడ్ శంకుస్థాపన.



పోరు తెలంగాణ ప్రతినిధి , మంచిర్యాల జిల్లా, ఆగస్టు 26.

భీమారం మండల కేంద్రంలో ని ఎస్సీ కాలనీలో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా నిర్మించే సీసీ రోడ్డు పనులకు కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పోడేటి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ ఆశీస్సులతో మండల కేంద్రంలో చాలావరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు చేశానని ఇప్పుడు కూడా ఐదు లక్షల వ్యయంతో ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం,ప్రజా ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి రాజ్ కుమార్, భీమారం మాజీ సర్పంచ్ గద్దె రాంరెడ్డి, వేల్పుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజు నాయక్, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ దాసరి శ్రీనివాస్, కొమ్ము అశోక్ యాదవ్, తువ్వ కుమార్ యాదవ్, జంగపల్లి రాజబాపు, గుండు తిరుపతి,జనగామ తిరుపతి, సుమలత,మరియు కాంగ్రెస్ శ్రేణులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ తో దేవాలయ అభివృద్ధి

**ముఖ్యఅతిథి ఎస్సీ కార్పొరేషన్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి

పెద్దపల్లి జిల్లా ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నూతన పాలకవర్గం తో ఆలయ చైర్మన్ ను దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ చీకట్ల మొండయ్య ను ఆలయ సన్నిధిలో ప్రమాణస్వీకారోత్సవం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ శాఖ మంత్రి ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు హాజరైనారు ఆలయం నిర్వాహకులు పూర్ణం కుంభంతో భాజా భజంతులతో ఆలయంలోకి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయం చుట్టూ 500 మీటర్ల దూరంలో ఉన్న దేవాలయం భూములు కొనరాదు అమ్మ రాదు పేర్కొన్నారు నా భూతో నా భవిష్యత్తు అని ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని అన్నారు ఒగ్గు పూజారులకు టికెట్ పై పూర్వం 25 శాతం ఉన్న కమిషన్ 10 శాతం పెంచి 35 శాతం తో జీవ పత్రం నూతన చైర్మన్ పాలకవర్గం తో ఒగ్గు పూజారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయం ఈవో బి సదయ్య, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, రికార్డు అసిస్టెంట్ మహదేవుని భూమయ్య, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పోత్కాపల్లి సబ్ ఇన్స్పెక్టర్ దీకొండ రమేష్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, నూతన డైరెక్టర్ తీర్థాల రాజారామ్, కాల్వ శ్రీరాంపుర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల సరూప, బొద్దుల లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తాన్ బద్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, అంకం రమేష్ , పడాల రాజు, తీర్థాల వీరన్న,, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొల్లూరులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుకుల పంపిణీ : ఆదర్శ్ రెడ్డి

రామచంద్రపురం ఆగస్టు 25(పోరు తెలంగాణ న్యూస్)

సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలంలోని కొల్లూరు డబల్ బెడ్ రూమ్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని భూమి ఆకాశం ట్రస్ట్ ఆధ్వర్యంలో నోటుబుకులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్ రూముల వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో 2200 మంది విద్యార్థులకు నోటుబుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, "రామచంద్రాపురం మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 14,000 మందికి పైగా విద్యార్థులకు నోటుబుకులు అందించాం. ఇది భూమి ఆకాశం ట్రస్ట్ వంతుగా చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగం," అని తెలిపారు. ఉపాధ్యాయుల కొరతను దృష్టిలో పెట్టుకుని బిఆర్ఎస్ నాయకులు సాయి చరణ్ గౌడ్, ఉమేష్, బుచ్చిరెడ్డి తలపెట్టిన ఉపాధ్యాయుల స్పాన్సర్ ప్రణాళికను అభినందించారు. ఇంతేకాక, పాఠశాల మౌలిక



వసతుల అభివృద్ధికి చెన్నారెడ్డి రూ.50,000 విరాళంగా ప్రకటించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాథోడ్ ,%ూాజూ% చైర్మన్ బుచ్చిరెడ్డి, దేవేందర్ యాదవ్, రవీందర్ రెడ్డి, కొల్లూరు నరసింహ, శ్రీశైలం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి హితమే పండగల పరమార్థం

**-మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్**

రామచంద్రాపురం ఆగస్టు 25(పోరు తెలంగాణ న్యూస్)

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీలో హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగ వెనుక ఒక పరమార్థం దాగి ఉందని, వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణసహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. వినాయక చవితిని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా నగర్ కాలనీలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రసాయనలతో కూడిన ప్రతిమలను చెరువులలో నిమజ్జనం చేయడం మూలంగా జంతుజాలం చనిపోవడంతో



పాటు, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. జిహెచ్ఎంసి, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రజలందరికీ ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వెలిమల పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు, రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్రీశైలం, మల్లారెడ్డి, శ్రీ పాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిభిరం.

**-కంటి ఆపరేషన్ కోసం 48 మంది రేకుర్తి ఆసుపత్రి కి తరలింపు.**

పోరు తెలంగాణ ప్రతినిధి, మంచిర్యాల జిల్లా, ఆగస్టు 26.

డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి, కరీంనగర్ వారి సౌజన్యంతో,చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు పడమటింటి కృష్ణమూర్తి ఫంక్షన్ హాల్ లో ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నూరు పట్టణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోలినేని దేవేందర్ రావు పాల్గొని, మాట్లాడారు. ప్రాణాపాయంగా ఉన్నప్పుడు, అత్యవసర పరిస్థితిలలో రక్తం అవసరం ఉంటుందన్న అవసరాన్ని గ్రహించి రక్త దాన శిభిరాలు నిర్వహించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మంచిర్యాల వారికి అందజేయడం,ఈ కంటి శిభిరం ద్వారా నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం అనేది చాలా గొప్ప విషయం అని ఈ కార్యక్రమాలు బాధ్యతో నిర్వహిస్తున్న చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి మరియు వారి బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న మీకు నా ప్రోత్సహం ఎప్పుడు ఉంటుందని తెలుపుతూ చెన్నూరు పరిసర ప్రాంత ప్రజలు చెన్నూరు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కంటి శిభిరానికి 120 మంది పేర్లు నమోదు చేసుకొని, బి పి, షుగర్, కంటి పరీక్షల అనంతరం 48 మంది కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించినట్లు,వారిని ఉచిత కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి ఆసుపత్రి కి పంపించినట్లు చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి తెలిపారు. ఐ పెషేంట్ లకు, వారి వెంట




వెళ్లే వారికి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత భోజన వసతి ఉంటుందని తెలుపుతూ, కంటి ఆపరేషన్ తరువాత బుధవారం నాడు చెన్నూరు కు తిరిగి వస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఎస్ ఐ సుబ్బారావ్,జోన్ ఛైర్పర్సన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్,ఐ క్యాంపు డాక్టర్ జ్యోతి, డాక్టర్ కుదుషా, చెన్నూరు లయన్స్ క్లబ్ కోశాధికారి లయన్ నిమ్మల సాగర్,ఐ క్యాంపు చైర్మన్ లయన్ బెల్లంపల్లి నాగరాజ గౌడ్, కో చైర్మన్ లయన్ మాదాసు కిష్టయ్య,లయన్ సభ్యులు కప్ప ప్రతాప్ సింగ్,ప్రకాష్ బాబు, కట్ట సదానందం, జక్కుల సత్యనారాయణ, పున్నం చందు, మోర్ల మధుకర్, రాజబాబు, కొల్లూరి శంకర్, నాథంగారి సత్యనారాయణ, పడమటింటి శ్రీనివాస్,మంచాల రాజబాబు, రవీందర్ గౌడ్, ఆర్ యం పి డాక్టర్ స్వామి, ఆశ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేయండి ఆర్ఐ కి వినతి పత్రం అందజేత

**-బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ మహా ధర్నా**

**-ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి**

సంగారెడ్డి జిల్లా, జిన్నారం లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టి %వీ=ా% ఆఫీసులో ఆర్ ఐ కి వినతి పత్రం అందజేయడం జరిగింది బిజెపి మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది జిన్నారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1 జంగంపేట్ 376 కి సంబంధించిన గ్రామస్తులు మాకు న్యాయం చేయాలంటూ గత ప్రభుత్వ హయంలో 180 ఎకరాలు తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే మా భూములు మాకు ఇస్తారా లేదా 600 గజాల హెచ్ఎండి లేఔట్ చేసి ఇస్తారా అని తెలపడం జరిగింది. నాలుగు సంవత్సరాలు గడిచిన ఫలితం శూన్యమైందని వారి ఆవేదన తెలిపారు ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి




అంజిరెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు దేశ్ పాండే జిన్నారం మండల అధ్యక్షులు జగన్ రెడ్డి ప్రతాప్ రెడ్డి రాజిరెడ్డి సుధాకర్ వీరేష్ అశోక్ యాదయ్య సీతరాజు యాదగిరి దుర్గేష్ మల్లేష్ ప్రవీణ్ బాధిత రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

# గణపతి నవరాత్రులను సామరస్యంతో జరుపుకోవాలి.

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**

పోరు తెలంగాణ ప్రతినిధి, మంచిర్యాల జిల్లా, ఆగస్టు 26.

ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పురస్కరించుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ప్రజలంతా సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, పంచాయితీ, పోలీస్, విద్యుత్ ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని, అనుమతి పొందిన గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల సమీపంలో మండపాలను నిర్మించవద్దని, రక్షణతో కూడిన వైరింగ్ వ్యవస్థను వినియోగించాలని, షార్ట్ సర్క్యూట్ లను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇన్వర్టర్లు, జనరేటర్లను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలని, విద్యుత్ సిబ్బందితో వైరింగ్ తనిఖీ చేయించుకోవాలని, ఇందు కొరకు టోల్ ఫ్రీ నం.1912లో సంప్రదించాలని తెలిపారు. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి మండపం ఎత్తు, వెడల్పు, ఏర్పాటు చేసిన ప్రదేశం వివరాలను సమర్పించినట్లయితే నిమజ్జనం రోజున రూట్ మ్యాప్ రూపొందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అగ్ని ప్రమాదాలతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనం రోజున అబ్కారీ మద్య నిషేధ శాఖ ఆధ్వర్యంలో డ్రై డే నిర్వహించాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గాను చెరువులు, గోదావరి నది, ఇతర నిమజ్జన ప్రాంతాలను సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని, మున్సిపల్, పంచాయితీ శాఖల ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఇందారం సమీపంలోని గోదావరి వంతెన వద్ద సింగరేణి ఆధ్వర్యంలో నిమజ్జనానికి అవసరమైన లైట్లు, క్రేన్లు ఇతర ఏర్పాట చేయాలని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ గత సంవత్సరం 2 వేల 400 విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయడం జరిగిందని, ఈసారి మండపాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఎలాంటి గొడవలు, ప్రాణ నష్టం జరగకుండా నిఘా నిర్వహిస్తామని, మండపాల ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. మండపాలలో రాత్రిపూట నిర్వాహకులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, భారీ విగ్రహాల వద్ద సి. సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దుండగులను శిక్షించాలి : పి ఓ డబ్ల్యు

**-ఎస్పీకి వినతిపత్రం ఇచ్చిన మహిళా సంఘం**

కొత్తగూడెం ఆగస్టు 25 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు

కుంట నుండి చింతూరు వెళ్తున్న ఆదివాసీ మైనర్ బాలికపై మద్యం తాగించి అత్యాచారం చేసిన ఆటో డ్రైవర్ మరియు వ్యక్తులను అరెస్టు చేసి శిక్షించాలని కోరుతూ ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పెద్దగ్రోని ఆదిలక్ష్మి,జిల్లా సహాయ కార్యదర్శి కల్తీ కోటమ్మ లు అన్నారు. కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు కి వినతిపత్రం అందజేశారుఅనంతరం కొత్తగూడెం ఐ ఎఫ్ టి యు కార్యాలయం నందు జరిగిన ప్రగతి శీల మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం లో వారు మాట్లాడుతూ ఆదివాసి మైనర్ బాలిక బంధువుల ఇంటికి వెళ్లి వస్తూ తన రక్తసంబంధీకుల దగ్గరికి పోదామని కుంట బస్టాండ్ కు వెళ్లి బస్ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కొంతమంది ఆటోలో వచ్చి మేము ఆ వైపునే వెళ్తున్నామని తీసుకెళ్తామని చెప్పి మాయమాటలతో ఆటో లో ఎక్కించుకొని మద్యం తాగించి మత్తు ఎక్కించి ఆ మహిళపై అత్యాచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. మహిళలు ఒంటరిగా పనులకు




పోవాలన్న బయటకు వెళ్లాలని భయభ్రాంతులకు గురి అయ్యే పరిస్థితి వస్తుందని ఆరు నెలల పాప నుండి 60 ఏళ్ల వృద్ధుల వరకు అత్యాచారాలు వేధింపులు హత్యలు పెరిగిపోతున్నాయని వారన్నారు..ఆదివాసి మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దుండగులను అరెస్టు చేసి శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కల్తీ కోటమ్మ,వెంకటమ్మ, సంధ్య, రాధ, రమ్య, జానకి, మంగమ్మ,వనజ తదితరులు పాల్గొన్నారు

# వయోజనులకు ఉపయోగకరంగా అక్షర వికాసం, మార్గదర్శిని

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

పోరు తెలంగాణ జిల్లా న్యూస్ ప్రతినిధి// మంచిర్యాల ఆగస్టు 25, 2025

నిరక్షరాస్యులైన వయోజనులకు ఉల్లాస కార్యక్రమం వాచకాలు "అక్షర వికాసం, మార్గదర్శిని" పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన అక్షర వికాసం, మార్గదర్శిని పుస్తకాలను జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉల్లాస కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులైన వయోజనులకు చదువు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా రూపొందించిన ఉల్లాస్ కార్యక్రమం వాచకాలు అయిన అక్షర వికాసం, మార్గదర్శిని పుస్తకాలు నిరక్షరాస్య వయోజనులకు ఉపయోగకరమని



తెలిపారు. చదువు మధ్యలో మానివేసిన వయోజనులకు ఓపెన్ స్కూల్ ద్వారా ఓపెన్ 10వ తరగతి, ఓపెన్ ఇంటర్మీడియట్ చదువుకుని అవకాశం ఉందని, అర్హత గల ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఉల్లాస్ కార్యక్రమం విజయవంతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. పి.లు జనార్ధన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దర్శించుకున్న దాసరి కల్పన

పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్రచారి

పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దాసరి కల్పన సోమవారం కుటుంబ సమేతంగా శ్రీ మల్లికార్జున స్వామి నీ దర్శించుకున్నారు అనంతరం గుడి ముందర పట్నం వేసి ముక్కలు చెల్లించుకున్నారు. వీరి వెంట పేరెంట్స్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, శంకర్ తదితరులు ఉన్నారు



R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
# పోరు తెలంగాణ
మంగళవారం 26 ఆగస్టు 2025

## పెద్దపల్లి మున్సిపాలిటీ మేనేజర్ మామిడిపల్లి లింగయ్య కి ఘన సన్మానం.



పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కే సదానందం. :-

మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల బహుజన్ సమాజ్ పార్టీ నాయకులుముల్కల్ల రాజేంద్రప్రసాద్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడుపెద్దపల్లి మున్సిపాలిటీ మేనేజర్ మామిడిపల్లి లింగయ్య ని ఘనంగా సన్మానించిన మంచిర్యాల పెద్దపల్లి జిల్లాల బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు,ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పెద్దపల్లి నియోజకవర్గం అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద,గుండవేణి స్వామి, కాసిపేట ఉదయ్, అడ్లూరి గంగారాం, కావ్వంపల్లి మారుతీ, పోలుదాసరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

పోరు తెలంగాణ జిల్లా న్యూస్//ప్రతినిధి మంచిర్యాల ఆగస్టు 25, 2025

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం శేషపల్లి గ్రామానికి చెందిన నక్క పవన్ కుమార్ తమ కుటుంబం గత సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని కొంతమంది అక్రమంగా ఆక్రమించుకొని తమను బెదిరిస్తున్నారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన పుప్పాల మహేష్ తనకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కళాశాలలో బి. సి. క్యాటగిరి క్రింద ఎం.పి.సి. మొదటి సంవత్సరంలో సీట్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం దాంపూర్ గ్రామానికి చెందిన అర్కాం గంగారాం, అర్కాం పోశయ్య తాము గత 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని తమ పేరిట పట్టా చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. మంచిర్యాల



పట్టణానికి చెందిన కొప్పుల సత్యనారాయణ తమ తాతల నుండి తమకు రావలసిన వాటా భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం బూడిదగడ్డ బస్తీకి చెందిన ఎనగందుల మౌనిక ఇందిరమ్మ ఇండ్ల అర్హుల సర్వేలో తనను అర్హులుగా ఎంపిక చేశారని, కానీ అర్హుల జాబితాలో తన పేరు లేదని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు పట్టణానికి చెందిన దొంగారి సాంబక్క తన భర్త చనిపోయినందున తనకు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట పట్టణం గోదావరి రోడ్ కు చెందిన మామిడి రాజశేఖర్ తాను ఇంటర్ ఒకేషనల్, ఎం. ఎల్. టి. ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ ప్రాంతానికి చెందిన చిట్యాల లింగయ్య, భీమయ్య, కంది సమ్మిరెడ్డి లు తమ దరఖాస్తులో వారి నివాసాలకు వెళ్లే దారిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, రోడ్డుపై చెత్త వేసే వారికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మంచిర్యాల జిల్లా చౌక ధరల దుకాణాల డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో గత 5 నెలలుగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ విడుదల చేయాలని కోరారు. మందమర్రి మండలం శంకర్ పల్లి గ్రామస్తులు తమ గ్రామం నుండి సండ్రోన్ పల్లి గ్రామానికి వెళ్లే రహదారి మరమ్మత్తులు చేపట్టి పాలవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొట్టే సంపత్ కుమార్ తమ గ్రామానికి ప్రధాన రహదారి ధ్వంసమైనందున రసూల్ పల్లి నుండి చిర్రకుంట వరకు రెండు వరసల రహదారి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులను సామరస్యంతో జరుపుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

పోరు తెలంగాణ జిల్లా న్యూస్ ప్రతినిధి// మంచిర్యాల ఆగస్టు 25, 2025

ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పురస్కరించుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ప్రజలంతా సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, పంచాయితీ, పోలీస్, విద్యుత్ ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని, అనుమతి పొందిన గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల సమీపంలో మండపాలను నిర్మించవద్దని, రక్షణతో కూడిన వైరింగ్ వ్యవస్థను వినియోగించాలని, షార్ట్ సర్క్యూట్ లను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇన్వర్టర్లు, జనరేటర్లను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలని, విద్యుత్ సిబ్బందితో వైరింగ్ తనిఖీ చేయించుకోవాలని, ఇందు కొరకు టోల్ ఫ్రీ నం.1912లో సంప్రదించాలని తెలిపారు. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి మండపం ఎత్తు, వెడల్పు, ఏర్పాటు చేసిన ప్రదేశం వివరాలను సమర్పించినట్లయితే నిమజ్జనం రోజున రూట్ మ్యాప్ రూపొందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అగ్ని



ప్రమాదాలతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనం రోజున ఆబ్కారీ మద్య నిషేధ శాఖ ఆధ్వర్యంలో డ్రై డే నిర్వహించాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గాను చెరువులు, గోదావరి నది, ఇతర నిమజ్జన ప్రాంతాలను సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని, మున్సిపల్, పంచాయితీ శాఖల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఇందారం సమీపంలోని గోదావరి వంతెన వద్ద సింగరేణి ఆధ్వర్యంలో నిమజ్జనానికి అవసరమైన లైట్లు, క్రేన్లు ఇతర ఏర్పాట చేయాలని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ గత సంవత్సరం 2 వేల 400 విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయడం జరిగిందని, ఈసారి మండపాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఎలాంటి గొడవలు, ప్రాణ నష్టం జరగకుండా నిఘా నిర్వహిస్తామని, మండపాల ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. మండపాలలో రాత్రిపూట నిర్వాహకులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, భారీ విగ్రహాల వద్ద సి. సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల నిరసన

అయిజ,ఆగస్టు25

మండల తాహసిల్దార్ ఆఫీస్ ముందు రేషన్ డీలర్ల సంఘం నాయకులు సోమవారం నిరనన కార్యక్రమం నిర్వహించారు.తాసిల్దార్ కార్యాలయం ఎదుట నినాదాలు చేశారు... అనంతరం తాసిల్దార్ జ్యోతి కి వినతి పత్రం అందజేశారు. రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు అంటే ఐదు (5) నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న డీలర్ల కమిషన్ త్వరగా విడుదల చేయించుట గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది పై విషయానుసారం తమరితో మనవి చేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్రంలో 17,200 మంది రేషన్ డీలర్లు కలరు. ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్, మే నెలలవారీగా బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఆ తర్వాత 2025 జూన్, జూలై మరియు ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 7 నుండి రాత్రి 10 గం.వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదు. ఏ నెల కమిషన్ ఆ నెలలో డీలర్ల ఖాతాలో జమచేయని కారణంగా రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అప్పులపాలయ్యారు. కావునా మాయందు దయతలంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లు ఇచ్చే కమిషన్ ను వేరు వేరుగా కాకుండా, పాత పద్దతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల కమిషన్ ఒకే సారి విడుదల చేసి డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని మా యొక్క ప్రార్ధన. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే. రాములు, మండల అధ్యక్షుడు పెద్ద శీను, డీలర్లు మేకల చిన్న శీను, రంగు ప్రతాప్, నర్సన్ గౌడ్, భీమయ్య, హనుమంతు గౌడ్, మహేశ్వరి, రంగు శివ, రంగు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని రాహుల్ గాంధీకి లేఖ

పోరు తెలంగాణ నెక్కొండ ఆగస్టు 25

నెక్కొండ పట్టణంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకాలకు ఇచ్చిన టువంటి హామీలను నెర వేర్చాలని రాహుల్ గాంధీకి లేఖలు రాసే కార్యక్రమాన్ని నెక్కొండ పట్టణంలో ప్రారంభించినారు 2023 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని గతంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకాలను పట్టించుకోలేదు ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి 18 నెలలైనా కూడా ఉ ద్యమకారులను పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా కూడా ఉ ద్యమకారులకు స్పష్టమైనటువంటి హామీ ఇచ్చి ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని రేవంత్ రెడ్డికి మరియు రాహుల్ గాంధీకి కూడా మేము తెలియజేస్తా ఉన్నాం అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాలలో ఈ కార్యక్రమం జరుగుతా ఉంది ఈరోజు మీనాక్షి నటరాజను కూడా వర్ధన్నపేటకు రావడం జరుగుతుంది ఆమెను కూడా కలిసి ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని విజ్ఞాపన పత్రని ఇవ్వడానికి మేము బయలుదేరుతున్నాం ప్రతి ఉద్యమకారుని గుర్తించడానికి ఒక కమిటీ వేయాలి 250 గజాల స్థలం ఇవ్వాలి జార?ండ్ తరహాలో నేలకు 25000 పెన్షన్ సౌకర్యం కల్పించాలి పదివేల కోట్లతోటి




ఉద్యమకారులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలి ఉ ద్యమకారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించాలి ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ ఉద్యమకారుల ఫోరం ఆర్ఆర్బి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు జలగం రమేష్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు మరియు ధోనికి రవి యాదగిరి పరకాల బిక్షపతి కత్తుల సదానందం కోమల్ రెడ్డి కోరుకొండ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## భజన మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పోతిరెడ్డి




బూర్గంపాడు ఆగస్టు 25 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు

బూర్గంపహాడ్ గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ భజన మల్లయ్య ఇటీవల అకాలమరణం చెందారు. సోమవారం నాడు దశదిన కర్మలో పాల్గొన్న బూర్గంపాడుసొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి మల్లయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మందా నాగరాజు, మైనారిటీ నాయకులు హెబూబ్ పాషా, ప్రభాకర్ యాదవ్, రాంబాబు యాదవ్, విలేకరులు ప్రవీణ్, చారీ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎంపికైన టీజీజెఎసి చైర్మన్,కో చైర్మన్ కు ఎంపీడీవో సన్మానం

ఊరుకొండ ఆగస్టు 25

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో సోమవారం రోజు ఎంపీడీఓ కార్యాలయంలో కల్వకుర్తి డివిజన్ టీజీజెఎసి చైర్మన్ గా ఎన్నిక కాబడిన సురేష్ పంచాయతీ కార్యదర్శి రేవల్లి, కో చైర్మన్ గా పంచాయతీ కార్యదర్శి బొమ్మరాసిపల్లి ని అభినందిస్తూ ఈ. కృష్ణయ్య, ఎంపీడీఓచే ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా కల్వకుర్తి డివిజన్ పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులతో సుహృద్భావంతో మెలగుతూ, అందరి సహకారంతో టీజీజెఎసి చైర్మన్ భాద్యతలు సక్రమంగా నిర్వర్తించగలరని ఆశాభావం వ్యక్తపరచడం జరిగింది. అలాగే ఊరుకొండ మండలం నుండి ఈ పదవికి ఎంపిక కావడం గర్వకారణం అని అభినందించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో లక్ష్మణ్ ఎంపీఓ, లక్ష్మమ్మ పర్యవేక్షకులు నర్సింహా, ఏపీఓ, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

Published, Editor, Owned by : KONDA PRAVEEN KUMAR, Printed at Vasu Offset Printers, Gangareddy Road, Town & Mdl, District : Mancherial 504208 (T.S.) Published at H.No. 5-126, Beet Bazar, Laxettipet Town & mdl, District : Mancherial 504215 (T.S.). Editor : Konda Praveen